సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 26, డిసెంబర్ 2024 పేజీలు - 8

# చిన్నారుల సంరక్షణకు అన్ని సౌకర్యాలు కల్పిస్తా

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- ఏ అవసరం ఉన్నా నాకు తెలియజేయండి 24 గంటల్లో ఏర్పాటు చేయిస్తా
- అన్ని పనులు ప్రభుత్వాలే చేయవు.. సాటి మనుషులుగా మనం కొంత సేవ చేయాలి





**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

నవమాసాలు మోసి ఒక తల్లి బిడ్డకు జన్మనిస్తుందని.. ఆ బిడ్డకు ఏం జరిగినా ఆ తల్లి తల్లడిల్లిపోతుందన్నారు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. అందుకే, నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలోని నవజాత శిశు సంరక్షణ కేంద్రంలో వైద్యపరికరాల కొరత ఉందని జిల్లా కలెక్టర్ నా దృష్టికి తీసుకురాగానే.. డీఎంహెచ్ ఓను పిలిపించి 30 లక్షల రూపాయలతో 24 గంటల్లోనే అధునాతన వైద్యపరికరాలు ఏర్పాటు చేసుకొని ఈ రోజు ప్రారంభించుకున్నాం. అనంతరం, మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత అతిపెద్ద జనాభా కలిగిన జిల్లా నల్గొండ.. జిల్లా ప్రభుత్వ ప్రధానాసుపత్రికి ప్రతిరోజు 1500 మంది అవుట్ పేషెంట్లు, వెయ్యి మందికి పైగా ఇన్ పేషెంట్లు వస్తారని, ఇక్కడ ప్రతి నెల 600 డెలివరీలు అవుతాయని చెప్పారు. 12 సంవత్సరాల క్రితం తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నవజాత శిశు సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, తిరిగి మళ్ళీ ఇప్పుడు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సుమారు

మిగతా 2లో

# ప్రతి ఒక్కరూ ఏసుప్రభు కృపతో సుఖ సంతోషాలతో జీవించాలి

## ఏఎస్పి రాములునాయక్



**నల్గొండ జిల్లా బ్యూరో**

క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని బుధవారం నల్లగొండ పట్టణ పరిధిలోని స్థానిక మిర్యాలగూడ రోడ్ గల హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలకు ఏఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా చిన్నారులు పలు క్రీస్తు గీతాలకు నృత్య ప్రదర్శనలు చేశారు. అదేవిధంగా క్వాయర్ టీమ్స్ ప్రత్యేకమైన ప్లీజ్ జీతాలను ఆలపించారు. ఈ సందర్భంగా పాస్టర్ పి ఆర్ డేవిడ్ క్రిస్మస్ సందేశాన్ని అందించారు, అనంతరం ఏ ఎస్పీ రాములునాయక్ మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం, అందరూ బాగుండాలని క్రైస్తవులు ప్రార్థనలు నిర్వహిస్తారని అదేవిధంగా పోలీస్ శాఖ కూడా ప్రజల సంక్షేమం కోసం రక్షణ కోసం

మిగతా 3లో



# క్రీడాలలో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి

## శంకర్ నాయక్, మోహన్ రెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : క్రీడలలో క్రీడాకారులు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. బుధవారం నల్గొండ పట్టణంలోని ఎన్.జి.కళాశాలలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డితో కలిసి కె.వి.ఆర్ కప్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోవటములను సమానంగా తీసుకుని ముందుకు పోవాలన్నారు. కె.వి.ఆర్ పోటీలను ప్రారంభించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్‌పిఎల్‌కు మించి కె.వి.ఆర్ క్రికెట్ కప్ పోటీలకు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వర్షం వలన పోటీలకు అంతరాయం ఏర్పడిందని, వర్షం తగ్గిన తర్వాత మ్యాచ్‌లు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. వర్షం కారణంగా క్రికెట్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరు కాలేకపోయారని తెలిపారు. కె.వి.ఆర్ కప్ క్రికెట్ పోటీలలో మొత్తం 70 జట్లు పాల్గొంటున్నాయని పేర్కొన్నారు. క్రీడాభిమానులను అరవించే విధంగా ఈ పోటీలను నిర్వహించాలని ఈ సందర్భంగా నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కెవిఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడు, నిర్వాహకులు నంద్యాల వీర బ్రహ్మ నంద రెడ్డి, గుండగొని సాయి, షేక్ జహంగీర్ బాబా, నరేందర్ యాదవ్, ఉమర్ షరీఫ్, పుట్ట రాకేష్, శివ, నల్గొండ అశోక్, ప్రసాద్, అజయ్, నందిని యాదవ్, హలీం, మొహమ్మద్ బిలాల్, సతీష్ రెడ్డి, నవీన్ రెడ్డి, బాసీత్, ఖలీం తదితరులు పాల్గొన్నారు.

# గోడకొండ్ల గ్రామంలో భక్తి భావం పెరగాలి

## మాజీ సర్పంచ్ విజయ గోవర్ధన్

ప్రతిరోజు ప్రతి ఇంట్లో అయ్యప్ప శరణు ఘోష

వివరాలు 8లో

## గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు

# ప్రభుత్వం సన్నాహకాలు

- మండలంలో మొత్తం ఓటర్లు 20,868
- పురుషులు 10,669,స్త్రీలు 10,199
- గ్రామపంచాయతీల ఓటరు తుది జాబితా విడుదల
- గ్రామాల్లో మొదలైన సందడి
- నోటిఫికేషన్ కోసం ఎదురుచూపు



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : జవనరి, ఫిబ్రవరి నెలల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహకాలకు సిద్ధమవుతుంది.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టంలో మార్పులు చేసింది. ఒక మండలంలో కనీసం ఐదుగురు ఎంపిటిసిలు ఉండే విధంగా మార్పులు చేశారు.అధికారులు సైతం ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతున్నారు.ఇప్పటికే ఓటర్ల తుదిజాబితా,వార్డుల విభజన ప్రక్రియను పూర్తి చేశారు.మండలంలో 11 గ్రామ పంచాయతీలు ఉండగా మొత్తం 110 వార్డులు, మొత్తం ఓటర్లు 20,868 మంది ఉన్నట్లు తేల్చారు.వారిలో ఎక్కుగా పురుషులు 10,199 , స్త్రీలు 10,669 మంది ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. కాగా ఇప్పటికే గ్రామపంచాయతీల్లో సందడి మొదలైంది. సర్పంచ్ బరిలో నిలవాలనే ఆయా పార్టీల ఆశా వాహులు ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనుల్లో పడ్డారు.

**అతిపెద్ద గ్రామపంచాయతీగా వేపలసింగారం**

మండలంలో అతిపెద్ద గ్రామపంచాయతీగా వేపలసింగారం ఉంది. వేపలసింగారంలో మొత్తం ఓటర్లు 4367 ఉండగా వారిలో పురుషులు 2153, స్త్రీలు 2214 మంది. ఇక సీతారాంపురంలో 431 మంది ఓటర్లతో అతి చిన్న గ్రామపంచాయతీ ఉంది.అమరవరం 2975 మంది ఓటర్లు ఉండగా పురుషులు 1511,స్త్రీలు 1464, మంది ఉన్నారు.బూరుగడ్డలో మొత్తం 2562 ఓటర్లు ఉండగా వారిలోపురుషులు 1308, స్త్రీలు 1254, మంది.లింగగరిలో మొత్తం 2278 మంది

మిగతా 3లో

సూర్య



# పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

## బీఆర్ఎస్వీ భువనగిరి నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎండి మున్నా



బీబీనగర్, మేజర్‌న్యూస్ తెలంగాణ రాష్ట్రంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీ బడుగుబలహీన వర్గాలకు చెందిన ఉన్నత విద్యను అభ్యసిస్తున్నా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని బీఆర్ఎస్వీ భువనగిరి నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎండి మున్నా డిమాండ్ చేశారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. విద్యార్థుల చదువులు పూర్తి అయిన సర్టిఫికేట్లు రాక తీవ్ర నష్టపోతున్నారని అన్నారు. ఫీజు బకాయిలు రాక విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని లేని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని ఎండి మున్నా హెచ్చరించారు.

# తోటి మిత్రుడి కుటుంబానికి చేయూత



బీబీనగర్, మేజర్,న్యూస్ : బీబీనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న మిత్రులు తమ తోటి మిత్రుడు ఆకస్మికంగా మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి ఆదుకున్నారు. వివరాల ప్రకారం బీబీనగర్‌కు చెందిన దార రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో తోటి మిత్రులు తల కొంత విరాళాలు వేసుకున్నారు. వారికి పాఠాలు బోధించిన గురువు సలీం చేతుల మీదుగా బుధవారం రాజు కుమార్తె పేర 50 వేల రూపాయలు ఫిక్సిడ్ డిపాజిట్ చేసి సదరు పత్రాన్ని రాజు కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం గురువు సలీం తాను స్థాపించిన పూర్వ విద్యార్థుల సంస్థ తరపున 10వేలు అందించారు. అదేవిధంగా నెలకు సరిపడు నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ,రవి కుమార్, సునీల్ కుమార్,లావణ్య,నళిని,భాస్కర్, సురేష్,నిరంజన్, మహేష్, సత్యనారాయణ, గణేష్, వెంకటేష్,రామాంజీ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యాధికారి డాకల్ రెడ్డి అకాల మరణం

హాలియా, మేజర్‌న్యూస్ : ఉమ్మడి అనుముల మండల విద్యాధికారి నిమ్మల డాకల్ రెడ్డి ఆకాల మరణం పట్ల సంతాపం తెలిపిన పిఆర్‌టియుటిఎస్, అనుముల



మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం. ఉమ్మడి అనుముల మండల విద్యాధికారిగా సేవలందించిన విశ్రాంత ఎంఇఓ నిమ్మల డాకల్ రెడ్డి ఆకాల మరణం పట్ల పిఆర్ టియుటిఎస్ శాఖ, అనుముల మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. మండలంలోని యాచారం గ్రామంలో స్వర్గీయ నిమ్మల డాకల్ రెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి, సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి అనుముల మండలంలో మండల విద్యాధికారిగా నిమ్మల డాకల్ రెడ్డి విద్యాభివృద్ధికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి, పెద్దవూర మండల విద్యాధికారి తరి రాము, పిఆర్‌టియుటిఎస్ అనుముల మండల ప్రధాన కార్యదర్శి చెన్ను వెంకటరెడ్డి, రాష్ట్ర బాధ్యులు కొల్లి శ్రీనివాస రెడ్డి, పెనుగొండ సుబ్బారావు, మందా సైదులు రావు గౌతమ్, అనుముల మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పాంపాటి పాండరయ్య, ప్రధాన కార్యదర్శి వాసుదేవుల పుల్లారెడ్డి, జువ్వాజి వెంకటేశ్వర్లు, వడ్లపల్లి నర్సిరెడ్డి, హనిమిరెడ్డి, రామలింగయ్య, షాబుద్దీన్, మనోహర్ రావు, పెద్దిరెడ్డి, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పగిళ్ల మారయ్య మృతి పార్టీకి తీరని లోటు

## బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మందుల సత్యం



మునుగోడు, మేజర్‌న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ నాయకులు పగిళ్ల మారయ్య మృతి పార్టీకి తీరని లోటనీ మునుగోడు బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు మందుల సత్యం అన్నారు. మండలంలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన పగిళ్ల మారయ్య మంగళవారం మృతి చెందారు. బుధవారం పగిల్ల మారయ్య పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. బిఆర్ఎస్ పార్టీ పరంగా ఆదుకుంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాదనబోయిన పరమేష్ యాదవ్, మండల నాయకులు జీడిమెట్ల జలంధర్, చీకటి మామిడి పార్టీ ప్రధాన కార్యదర్శి సింగం సైదులు యాదవ్, దేశరాజు వెంకటేశ్వరావు,మాజీ వార్డ్ నెంబర్ పద్మారావు, జీడిమండ్ల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఇక నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంక్

## – ఈ నెల 28 నుంచి 30 వరకు బ్యాంక్ సేవలకు అంతరాయం

## – మేనేజర్ టి.ఉదయ్ కిరణ్ రావు




మునుగోడు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఇక నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మారనున్నదనీ మునుగోడు ఏపీజీవీబి బ్యాంకు మేనేజర్ టీ.ఉదయ్ కిరణ్ రావు వినియోగదారులకు సూచించారు. బుధవారం ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ 2025 జనవరి 1నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల విలీనంలో భాగంగా ఒకే రాష్ట్రానికి ఒకే గ్రామీణ బ్యాంకు ఏర్పాటులో భాగంగా నాణ్యమైన సేవలు అందించేందుకు విలీన ప్రక్రియ చేస్తురాన్నారు. ఈ పక్రియలో భాగంగా సాంకేతిక పరంగా ఈనెల 28 నుంచి 30 వరకు బ్యాంకు సేవలను నిలిపివేయడం జరుగుతుందని వినియోగదారులకు తెలిపారు. ఈ మార్పులో భాగంగా తెలంగాణలోని 493 బ్రాంచీలు 9 రీజినల్ కార్య కార్యాలయాలు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం కానున్నాయని పేర్కొన్నారు. ఖాతాదారులు అత్యవసర సేవలను ఈనెల 27 వరకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఖాతాదారులు ఏమైనా సందేహాలు ఉంటే ఈనెల 27 వరకు బ్యాంకులో సంప్రదించాలని కోరారు.

## పూర్వ విద్యార్థుల మహా ఆత్మీయ సమ్మేళనానికి రావాలని

# శాసనమండలి చైర్మన్‌ను ఆహ్వానించిన పూర్వ విద్యార్థులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : పూర్వ విద్యార్థుల మహా ఆత్మీయ సమ్మేళనానికి రావాలని 1960 నుండి 2023 వరకు మునుగోడు హైస్కూల్‌లో చదివిన పూర్వ విద్యార్థులు బుదవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డినీ ఆహ్వానిస్తూ పూర్వ విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మునుగోడు హైస్కూల్‌లో 1960 నుండి 2023 వరకు చదివిన పూర్వ విద్యార్థుల మహా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నామని మండలి చైర్మన్‌కి వివరిస్తూ సూచనలు, సలహాలు తీసుకొన్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ మహా సమ్మేళన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరవుతానని మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. అనంతరం మండలి చైర్మన్ మాట్లాడుతూ మునుగోడు హైస్కూల్‌తో తనకు ఉన్న జ్ఞాపకాలను, తోటి విద్యార్థులతో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అందుకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించుకొని కలిసి కట్టుగా విజయవంతం చేయాలని తేదీని ఖరారు చేసి చెబితే తాను తప్పక హాజరు అవుతానని హామీ ఇచ్చారు. మండలి చైర్మన్‌ను కలిసిన వారిలో పాలకూరి నరసింహ, కర్నాటి స్వామి, బట్ట పోతుల ప్రదీప్, పల్లెర్ల శ్రీకాంత్, రావిరాల కుమారస్వామి, బండారు వెంకన్న లు ఉన్నారు.

# చిన్నారుల సంరక్షణకు అన్ని సౌకర్యాలు కల్పిస్తా

(మొదటిపేజీ తరువాయి)

30 లక్షల రూపాయల విలువ కలిగిన అధునాతన పరికరాలు నవజాత శిశు సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అప్పుడే పుట్టిన పిల్లలకు జాండీస్ రావడం, తక్కువ బరువుతో పుట్టడం, తల్లిపాలు తీసుకోలేకపోవడం, అలాగే తల్లులు పిల్లలకు వివిధ కారణాలవల్ల వెంటనే పాలు ఇవ్వలేకపోవడం వంటి వాటన్నిటిని కొత్తగా ఏర్పాటు చేసే ఈక్విప్మెంట్ ద్వారా అధిగమించవచ్చని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు డెలివరీలతో పాటు, చిన్నపిల్లలకి అత్యవసర వైద్య చికిత్సలు అందించడం వల్ల 60 నుండి 70 వేల రూపాయల ఖర్చును మిగిలించి పేదవారికి ఉపయోగపడవచ్చు అని తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న కొత్త భవనంలో ఒక ఫ్లోర్ మొత్తం ప్రసవాల కోసం ఏర్పాటు చేస్తామని మంత్రి వెల్లడించారు. మార్చ్ లోగా క్రిటికల్ కేర్ యూనిట్ పూర్తి చేస్తామని ఆయన వెల్లడించారు. జిల్లాకు ఇటీవల అధునాతన 108 అంబులెన్స్ వాహనాలు వచ్చాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. వచ్చే వారం నుండి గురుకులాలను తనిఖీ చేస్తామని, విద్యార్థులకు కల్పించే సౌకర్యాలు, ఇతర వసతులను పరిశీలించనున్నట్లు మంత్రి వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ వివిధ రకాల ఇన్ఫెక్షన్ల వల్ల నవజాత శిశువులకు ఇబ్బందులు కలుగుతుందని, అందువల్ల వారి ఆరోగ్య సంరక్షణలో భాగంగా నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నవజాత శిశు సంరక్షణ కేంద్రంలో వివిధ రకాల సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేయడం పట్ల ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్కొక్కటి 15 నైస్ నియోటెక్ వార్మర్లను, 10 నియో ఫోటో తెరఫీ సింగిల్ సర్ఫేస్ యూనిట్లను, 10 ఆకాష్ సైరింగ్ పంపులను, 5 నెల్ కార్ పల్స్ ఆక్సీమీటర్లను, 2 ట్రాన్స్క్యూటేనియస్ బిలురుబినేటర్లు, 100 మిట్టెన్స్, 100 బూటీలు, 200 స్వద్దే బ్లాంకెట్లు, 4 బబుల్ సిపిఎపి కంప్రెసర్లు, మూడు నియోనటల్ రెస్యూటేషన్ కిట్లు, నాలుగు ఎన్ఐబిపి యూనిట్లు, 13 లీటర్ల ఆటోక్లేవ్, 4 రూమ్ టెంపరేచర్ థర్మామీటర్లు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా నవజాత శిశు సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేశారని చెప్పారు. మంత్రి అడగ్గానే వెంటనే అవసరమున్న అన్ని పరికారాలు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా కొని ఏర్పాటు చేయడం నిజంగా వారి మంచి మనసులు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, చిన్న పిల్లల విభాగం అధిపతి డాక్టర్ వందన, ఇన్చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ నగేష్ తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ ఏసుప్రభు కృపతో సుఖ సంతోషాలతో జీవించాలి

(మొదటిపేజీ తరువాయి)

పని చేస్తారని తెలిపారు, ప్రతి ఒక్కరూ మతసామ్రాస్యానికి ప్రతీక గా జీవించాలని అప్పుడే ప్రశాంతమైన వాతావరణం నెలకొంటుందని ఆయన సూచించారు, పాస్టర్స్ డేనియల్, వినోద్ కుమార్లు మాట్లాడుతూ సర్వ మానవాళి రక్షణ కోసం ఏసుప్రభు జన్మించి వారి పాపాలను రూపుమాపేందుకు రక్తం చిందించి సిలువ మరణం ఉంది తిరిగి లేచిన గొప్ప దేవుడని యేసయ్య సేవలను కొనియాడారు, ప్రతి ఒక్కరు ఏసుప్రభు చూపిన మార్గంలో పైనుంచి తమ జీవితాలను మార్చుకోవాలని అదేవిధంగా దేశ ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ సంఘ సభ్యులు పెద్దలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సన్నాహకాలు

(మొదటిపేజీ తరువాయి)

ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 1124,స్త్రీలు 1154 మంది.లక్కవరంలో మొత్తం 2055 మంది ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 1016,స్త్రీలు 1039 మంది.గోపాలపురంలో మొత్తం ఓటర్లు 1813 మంది ఉండగా వారిలో పురుషులు 876 మంది, స్త్రీలు 937 మంది. శ్రీనివాసపురంలో మొత్తం ఓటర్లు 1584 మంది ఉండగా వారిలో పురుషులు 771 మంది స్త్రీలు 813 మంది. కరక్కాయలగూడెంలో మొత్తం ఓటర్లు 1531మంది ఉండగా వారిలో పురుషులు 733 మంది, స్త్రీలు 798 మంది, మర్రిగూడెంలో మొత్తం 707 మంది ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 326 మంది, స్త్రీలు 381 మంది.అంజలీపురంలో మొత్తం ఓటర్లు 565 మంది ఉండగా వారిలో పురుషులు 275 మంది, స్త్రీలు 290 మంది ఉన్నారు.

***ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నాం***
***– ఎంపిడివో పి.లావ్యణ, హుజూర్‌నగర్***

గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చిన నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇప్పటికే గ్రామాల్లో వార్డుల వారీగా ఓటర్ల జాబితాను తయారు చేసి పంచాయతీలకు పంపించాం.ప్రభుత్వ నోటిఫికేషన్ విడుదల కోసం వేచి చూస్తున్నాం.

# యాదాద్రిలో పోటెత్తిన భక్తజనం

## శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలలో పాల్గొన్న భక్తులు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : పంచనారసింహులు కొలువై ఉన్న యాదాద్రి పుణ్యక్షేత్రంలో బుధవారం భక్తజనుల ఆరాధనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. బుధవారం క్రిస్మస్ పండుగ సెలవురోజు కావడంతో యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ పెరిగింది.ఉదయం నుంచే తమ కుటుంబ సభ్యులతో క్యూలైన్లలో బారులు తీరిన భక్తులు.భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ఆలయ మాడవీధులు,కళ్యాణకట్ట, పుష్కరిణి, వ్రత మండపం, వాహనాల పార్కింగ్, ఘాట్ రోడ్డు పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి.ధర్మ దర్శనం. 2గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనం,గంట సమయం పడుతోంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు క్షేత్రాన్ని సందర్శించి హరి, హరులను దర్శించుకున్నారు. భక్తులు తమ కుటుంబీకులతో కొండ కింద లక్ష్మీ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి, సంకల్పం చేపట్టారు. పలువురు తలనీలాలు సమర్పించారు. శ్రీసత్య నారాయణస్వామి వ్రతాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

# వైభవంగా 9వ రోజు ధనుర్మాస ఉత్సవాలు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో అత్యంత వైభవోపేతముగా నిర్వహిస్తున్నటువంటి ధనుర్మాస ఉత్సవములో భాగంగా 10వ రోజు. గోదాదేవి మరో గోపికను నిద్రలో నుండి లేపి వారి గోష్టిలో కలుపుకోవాలని అనుకున్నది. ఆ గోపిక ఎంత సేపటికి లేవకపోయే సరికి కనీసం మాట్లాడొచ్చు కదా, కుంభకర్ణుడు వారి సొత్తు అయిన గాడ నిద్ర ను నీకు ఏమైనా ఇచ్చాడా ? నిద్రా మైకము వీడి వారితో రమ్మని ఆహ్వానించింది గోదాదేవి. పరిమళముగల మాలలు ధరించి, శంఖ చక్ర గదా కిరీటము గల నారాయణుడిని కొలిస్తే పరై అనే దానిని మనకు ఇస్తాడు అని చెప్పి తన గోష్టిలో గోపికలను కలుపుకొంటుంది గోదాదేవి.

## సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం

# మహాసభకు వెళ్లిన ఆర్ఎంపీ వైద్యులు



గుర్రంపోడు, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా కేంద్రంలోని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం భవనంలో నిర్వహించనున్న నల్లగొండ జిల్లా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం 18వ వార్షికోత్సవ మహాసభలో పాల్గొనడానికి బుధవారం గుర్రంపోడు మండల ఆర్ఎంపీ వైద్యులు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనేక వ్యయ ప్రయాసల కోర్చి గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వైద్య సేవలను అందిస్తున్న గ్రామీణ ఆర్ఎంపీ వైద్యులను ప్రభుత్వం గుర్తించి తగిన విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం గుర్రంపోడు మండల అధ్యక్షుడు దాసోజు కృష్ణమాచారి,ప్రధాన కార్యదర్శి ఎం.డీ సులేమాన్, గౌరవాధ్యక్షులు కట్ట శ్రీశైలం, ఉపాధ్యక్షులు బడుగుల శ్రీనివాస్, జిల్లా ఈసీ మెంబర్లు జోగు మల్లికార్జున్,కంబాల శివలీల, కార్యవర్గ సభ్యులు చాడ వెంకటేశం, బూరెల ప్రభాకర్, కట్టెబోయిన శంకర్,వద్దిరెడ్డి సురేష్ రెడ్డి, కటకం శివ, జిట్టమోని శివ, దాసరి రవి, పిల్లి లింగస్వామి, బండి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన ఏజేఆర్ ఫౌండేషన్



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన గొలుసుల కొమరయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ఏర్పాటు చేసిన ఆర్థిక సహాయాన్ని బుధవారం మృతుని కుటుంబ సభ్యులను ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి వట్టిపల్లి మల్లేష్ గౌడ్ సాయి పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన మాజీ జెడ్పీటీసీ



గుర్రంపోడు, మేజర్‌న్యూస్ : గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన పగిళ్ల రాజశేఖర్– వసుమతి దంపతుల కుమార్తె ప్రతిభ, కుమారుడు సంజయ్ కుమార్‌ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం బుధవారం ధర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ సన్నిధిలోని వేద ఫంక్షన్ హాల్ నందు జరిగినది.ఈ మహోత్సవానికి గుర్రంపోడు మండల మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్ హాజరై ప్రతిభ, సంజయ్ కుమార్‌లను ఆశీర్వదించి శుభాశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు రావుల వెంకటనారాయణ గౌడ్,మోపూరి యాదగిరి రెడ్డి, వద్దిరెడ్డి యాదగిరి రెడ్డి, జాల పెద్ద సత్తయ్య, అయితరాజు జానయ్య, గుండెబోయిన కిరణ్ కుమార్, జాల యాదయ్య, షేక్ సయ్యద్ మియా,చాడ చక్రవర్తి, మదర్యా, రావుల ఏడుకొండలు గౌడ్, రావుల శ్రీనివాస్ గౌడ్, జాల నరసింహ, కూరాకుల లింగయ్య, పోలేపల్లి సైదులు, జాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పాశం గోపాల్ రెడ్డి



గుర్రంపోడు, మేజర్‌న్యూస్ : సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం సికింద్రాపూర్ లోని ఫంక్షన్ హాల్ నందు బుధవారం జరిగిన నవీన్ రెడ్డి– అనూష ల వివాహ మహోత్సవానికి బీఆర్ఎస్ అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేకల రఘుపతి రెడ్డి,వెంకటాచారి, మునుకుంట్ల శ్రీనివాస్ రెడ్డి,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



హుజూర్‌నగర్ రల్,మేజర్ న్యూస్ః పట్టణంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో క్రిస్మస్ పర్వదిన వేడుకలను బుధవారం క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. క్రైస్తవులు చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించినంతరం కేక్‌ను కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాస్టర్లు యేసుక్రీస్తు జీవిత చరిత్ర గురించి క్రైస్తవులకు వివరించారు. కార్యక్రమంలో పాస్టర్లు,క్రైస్తవులు పాల్గొన్నారు.

**కనగల్ ః** మండల వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా



నిర్వహించుకున్నారు. ఆయా చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు జరిపి కేక్ కట్‌చేసారు. ఒకరి నోకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చెల్లాయిగూడేం గ్రామంలోని ఆపోస్తలుల ప్రార్ధన మందిరంలో అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఫాస్టర్ సామ్యేల్ జేమ్స్,మాజీ కోఆప్షన్ సభ్యుడు హపీజోద్దీన్, పగిడిపాటి సత్తయ్య, పరమేష్,మాజీ ఎంపీటీసీ తలారి జగాల్, మండలి పరమేష్, శ్రీరాములు, శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీన్ తదితరులు పాల్గోన్నారు.

**చివ్వెంల ః** ప్రపంచ వ్యాప్తంగా జరుపుకొని అతిపెద్ద పండుగ క్రిస్మస్‌అని సూర్యాపేట






డిఎస్పీ గొల్లూరి రవి కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని చివ్వెంల మన్నా చర్చిలో, సూర్యాపేట పట్టణంలోని 4వ వార్డు ఖాసీంపేట నందు బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ కరుణశ్రీ (హెప్సిబా) ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సూర్యాపేట డిఎస్పీ గొల్లూరి రవి కవిత దంపతులు పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి వారు మాట్లాడుతూ అజ్ఞానం, అవివేకం, అంధకారం అములుకున్న సమయంలో దేవుడు మానవ శరీరధారియై ఈ లోకంలో సంచరించి వాటి నుండి బయటపడేందుకు తన బోధనలు అందించారని అన్నారు. యేసుక్రీస్తు ఆశీస్సులు అందరు పొందుకోవాలని, సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంచిపెట్టి, అనంతరం వారి చేతుల మీదుగా 100 మంది పేద వితంతు, వృద్ధ మహిళలకు దుస్తుల (చీరెల) పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ సతీమణి కవిత, అనంతుల నాగరాజు, తప్పెట్ల తిరుపతి, మీసాల తీతు, బుడిగె నాగరాజు, యడవెల్లి యేసుపాదం, ఆదిమళ్ళ బాబు, మామిడి వెంకన్న, కృష్ణ, యాదగిరి, మామిడి కిరణ్, రామకృష్ణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంతో పాటు మండల పరిధిని అన్ని గ్రామాలలో క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. పొనుగోడు గ్రామంలో ఉన్న ప్రార్ధన మందిరంలో రెవరెంట్ ఫాదర్ సుధీర్ ఆధ్వర్యంలో ఏసు ప్రభువును కొలస్తూ భక్తులు ఆలపించిన దైవభక్తి గీతాలు, కీర్తనలు అలరించాయి. ఈ సందర్భంగా ఫాదర్స్ ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతకు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అల్లం ప్రభాకర్‌రెడ్డి, నరేష్,దుర్గం ప్రభాకర్,జోస్ జోసెఫ్, అనూష, జైమాల్, మేరీ, అరుణ, పవన్, సాయి, శ్రీను, పెద్దపిల్లి నాగేశ్వరరావు, సత్యం, ఆశీర్వాదం, వీరయ్య, యేసురత్నం, మత్తయి, రమేష్, నాగరాజు పాల్గొన్నారు.

**సూర్యాపేట ః** ఏసుక్రీస్తు బోధనలు అందరికి ఆదర్శనీయమని, అందరి ప్రార్ధనలు



ఫలించి ప్రశాంతంగా జీవించాలని మాజీమంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నిర్మల మాతా చర్చ్, సిల్వి సిలోయం చర్చ్, గ్రేస్ చర్చ్, మన్నా చర్చ్, సెయింట్ బాప్టిస్ట్ చర్చ్‌లలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మతాల ప్రధాన పండగలను అధికారికంగా నిర్వహిస్తూ వాటి ప్రాధాన్యత పెంచిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. గత పదేండ్లుగా ఆయా మతాల ప్రధాన పండుగలను నిర్వహించకుంటూ మరింత ఐక్యతను పెంచుకున్నామన్నారు. అన్ని మతాల ఆశీర్వాదాలు ప్రజలందరిపై ఉండి తెలంగాణ సమాజం మరింత అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమల్ల అన్నపూర్ణ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్, నాయకులు నంద్యాల దయాకర్ రెడ్డి, ఉప్పల ఆనంద్, మారుపెద్ది శ్రీనివాస్ గౌడ్, నెమ్మాది బిక్షం, జీడి బిక్షం, తూడి నరసింహారావు, పూర్ణ శశికాంత్, తాహెర్‌పాషా, బత్తుల జానీ, గండూరి కృపాకర్‌లతోపాటు ఆయా చర్చిల పాస్టర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**తిరుమలగిరి(సాగర్) :** ఏసుప్రభువును ఆశయాలను, ఆలోచనలను పాటించడమే



నిజమైన ఆరాధనని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్ ఛైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. బుధవారం నల్గొండ జిల్లా,నాగార్జున సాగర్ నియోజకవర్గం, తిరుమలగిరి(సాగర్) మండలంలోని శ్రీరాంపల్లి గ్రామంలో ప్రొఫెసర్ యం.మాల్యాద్రి (గిడియన్)స్థాపించిన నూతన చర్చి, హ్యాపి వృద్ధాశ్రమం ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని అన్నారు. ఏసుప్రభువు చూపించిన మార్గంలో ఈ ప్రపంచం నడవాలన్నారు, ప్రజలందరూ ఒకరి పట్ల ఒకరు శాంతి, ప్రేమ, కరుణ, దయ, సహనం, ఓర్పు, ఓదార్పు కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. సరైన క్రమశిక్షణ సక్రమమైన ప్రవర్తన ను కలిగి ఇతరుల పట్ల బాధ్యతతో నడుచుకోవాలన్నారు. ఇవే ఏసుప్రభువు చూపించిన మార్గాలన్నారు. ఏసుప్రభు బాటలో ప్రపంచ దేశాలు ఒక దేశం పట్ల మరొక దేశం సారూప్యత ను సహానుబంధాన్ని కలిగి మైత్రితో నడుచుకుని, ఈర్ష, అసూయ విద్వేశాలను నిర్మూలించాలన్నారు. ఏసుప్రభువును ఆశయాలను ఆలోచనలను పాటించడమే నిజమైన ఆరాధన అన్నారు. గిడియాన్ (మాల్యాద్రి) అతి పెద్ద చర్చి నీ ఏర్పాటు చేయడమే కాకుండా వృద్ధాప్యంలో ఏ దిక్కు లేని అవ్వా తాతలుకి ఒక వృద్ధాశ్రమం ఏర్పాటు చేయటం హర్షించ దగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ గిడియన్, కాంగ్రెస్ నాయకులు మేరావత్ ముని నాయక్, కొర్ర శంకర్, శివాజీ, హనుమ నాయక్ తదితరులు పాల్గోన్నారు. ఆలోచనలను పాటించడమే నిజమైన ఆరాధన తిరుమలగిరి(సాగర్) ఏసుప్రభువును ఆశయాలను, ఆలోచనలను పాటించడమే నిజమైన ఆరాధనని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్ ఛైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. బుధవారం నల్గొండ జిల్లా,నాగార్జున సాగర్ నియోజకవర్గం, తిరుమలగిరి(సాగర్) మండలంలోని శ్రీరాంపల్లి గ్రామంలో ప్రొఫెసర్ యం.మాల్యాద్రి (గిడియన్) స్థాపించిన నూతన చర్చి, హ్యాపి వృద్ధాశ్రమం ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యా ప్తంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని అన్నారు. ఏసుప్రభువు చూపించిన మార్గంలో ఈ ప్రపంచం నడవాలన్నారు, ప్రజలందరూ ఒకరి పట్ల ఒకరు శాంతి, ప్రేమ, కరుణ, దయ, సహనం, ఓర్పు, ఓదార్పు కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. సరైన క్రమ శిక్షణ సక్రమమైన ప్రవర్తనను కలిగి ఇతరుల పట్ల బాధ్యతతో నడుచు కోవాలన్నారు. ఇవే ఏసుప్రభువు చూపించిన మార్గాలన్నారు. ఏసుప్రభు బాటలో ప్రపంచ దేశాలు ఒక దేశం పట్ల మరొక దేశం సారూప్యతను సహానుబంధాన్ని కలిగి మైత్రి తో నడుచుకుని, ఈర్ష, అసూయ విద్వేశాలను నిర్మూలించాలన్నారు. ఏసు ప్రభువు ను ఆశయాలను ఆలోచనలను పాటించడమే నిజమైన ఆరాధన అన్నా రు. గిడియాన్ (మాల్యాద్రి) అతి పెద్ద చర్చినీ ఏర్పాటు చేయడమే కాకుండా వృద్ధా ప్యం లో ఏ దిక్కు లేని అవ్వా తాతలుకి ఒక వృద్ధాశ్రమం ఏర్పాటు చేయటం హర్షిం చ దగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ గిడియన్, కాంగ్రెస్ నాయకులు మేరావత్ ముని నాయక్, శంకర్, శివాజీ, హనుమనాయక్ పాల్గోన్నారు.

**బీబీనగర్ ః** క్రిస్మస్ సందర్భంగా బుధవారం మండలకేంద్రంలోని పలు చర్చిలో




క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మన్నె చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్ రెడ్డి,ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్‌లు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గోళి పింగల్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక మంది ప్రపంచ శాంతిని కాంక్షింస్తూ జరుపుకునే పండుగ క్రిస్మస్ అని,క్రైస్తవులంతా సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్,మాజీ వార్డు సభ్యులు పంజాల సురేష్ గౌడ్,మంగ అశోక్,క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** యేసు క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయం అని ఘటుప్పల్



ఎస్సై గుత్తా వెంకట్ రెడ్డి అన్నారు. బుదవారం గట్టుప్పల్ మండలంలో హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చిలో క్రిస్టియన్ సోదరులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపీ మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మ దినాన్ని పురస్కరించుకుని జరుపుకొనే క్రిస్మస్ పండుగ క్రైస్తవులకు పరమ పవిత్రమైనదని ఆయన అన్నారు. ప్రేమను పంచడం, మంచి మనసుతో సేవ చేయడం ఎలాగో క్రీస్తు బోధనలు ఉంటాయని తెలిపారు. యేసు ప్రభువు ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని కోరారు. ప్రజలకు ఏసు క్రీస్తు చల్లని దీవెనలు ఎల్లప్పుడూ మెండుగా ఉండాలని ఆకాంక్షిచారు. అనంతరం కేక్ కట్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాస్టర్ బి.జెర్మియా, క్రీస్తు సందేశాన్ని భక్తులకు బోధించారు. ఈ కార్యక్రమంలో బొంత శంకర్, శ్రీను, వీ.రాజు, పి.రాజు, జాన్ స్వామి, థామస్ తదితరులు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో బుధవారం






క్రిస్మస్ పండుగ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణం యాదగిరిపల్లి గెత్సే ప్రార్ధన మందిరంలో, ఆలేరు పట్టణంలోని పలు చర్చిలు, గుండ్లగూడెం గ్రామంలో రెండు చర్చిల్లో ఆత్మకూరు మండలం కేంద్రంలోని చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు. ఈ సందర్భంగా కేక కట్ చేసి క్రిస్టియన్ సోదరి సోదరులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ సాటి మనిషి పట్ల ప్రేమను, దయను కలిగి ఉండి నిస్వార్థంగా సేవ చేయడం, ఆ ఏసు క్రీస్తు నుండి మనం నేర్చుకోవాల్సిన సుగుణాలు, మనకు కీడు తలపెట్టిన వారినైన సరే క్షమించగల గొప్పగుణం ఏసు నుండి నేర్చుకోవాలి, కరుణామ యుడైన యేసు దీవెనలు మీ ఇంటిల్లపాదకి లభించారని కోరుకుంటు క్రైస్తవ సోదర, సోదరిమా ణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు. ప్రేమ, శాంతి ద్వార ఎద్దైన సాధించవచ్చని యేసు ప్రభు నిరూపించాడు. యేసుక్రీసు బోధనలను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయి శత జయంతి వేడుకలు




గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ అధ్వర్యంలో బుధవారం మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్‌పేయి శతజయంతి వేడుకలను ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పిం చారు. గడ్డిపల్లి గ్రామంలో స్వచ్ఛ భారత్‌లో భాగంగా రోడ్లను శుభ్రపరిచారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు నర్సింగ్ అంజయ్యగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు జనిగల శ్రీనివాస్‌గౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి, చిత్తూలురు సోమయ్య, వెంకటేశ్వర్లు, పొలిశెట్టి అంజయ్య, రామినేని అశోక్, కృష్ణయ్య, తాళ్ల నరేష్, స్వామి, రావుల ఆంజనేయులు, యడవెల్లి సాగర్‌రెడ్డి, కొణతం జనార్ధన్‌రెడ్డి, బాలకృష్ణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**బీబీనగర్ ః** మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జయంతి సందర్భంగా బుధవారం



బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు ఇంజమూరి ప్రభాకర్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు వాజ్‌పేయి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు నరోత్తమ రెడ్డి, బోయినపల్లి గోపాల్ రెడ్డి, బీజేపీ ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీకాంత్ గౌడ్, భూతు అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, యువ మోర్చా ఉపాధ్యక్షులు ప్రదీప్ గౌడ్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట భారతీయ జనతా పార్టీ అద్యక్షుడు కర్రే ప్రవీణ్



ఆధ్వర్యంలో భారత రత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జయంతి వేడుకలు పట్టణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలోబిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ బుధవారం దేశ వ్యాప్తంగా సుపరి పాలన దినోత్సవంగా జరుపు కొంటున్నాము. భారత జాతికి శాంతిమంత్రం జపించడమే కాదు, యుద్ధతంత్రం కూడ తెలుసునని నిరూపించిన నాయకుడు తన జీవితాన్ని భారతమాత సేవకై అంకితమిచ్చిన దేశభక్తుడు అఖండ భారతం కోసం కలలు కన్న దార్శనికుడు ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి. పార్టీలు ఉంటాయి - పోతాయి, కానీ దేశం ముఖ్యం, దేశంలో ప్రజాస్వామ్యం ముఖ్యమని చాటిచెప్పిన అటల్ బిహారీ వాజ్ పేయి" జయంతి సందర్భంగా పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్ పండ్లు పంచడం జరిగింది. జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్యా మట్లాడుతూ గ్రామీణ సడక్ యోజన ద్వార పెద్ద రోడ్లకు చిన్న రోడ్డు సౌకర్యం కల్పించిన నేత వాజపేయి అని అన్నారు. వాజపేయి రాజనీతి దేశానికి దిశా నిర్దేశం చేసి అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లిన వాజ్‌పాయ్‌నీ ఆదర్శంగా తీసుకొని యువత అభివృద్ధి వైపు పయనించాలని, పట్టనంలో పార్టీని బలోపేతం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు కిషన్ నాయక్, పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్, మండల అధ్యక్షులు గుంటి పల్లి సత్యం, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, ఉపాధ్యక్షులు బండారపు మల్లేష్ గౌడ్,దొమ్మట ప్రభాకర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు సుడుగు రాజారెడ్డి, సీనియర్ నాయకులు భొంగిరి శ్యామ్, ఆలేటి కర్ణ, వాల్మీకి అజయ్, పలుగుల సురేష్, ఆకుల దేవేందర్, వంగ శ్రీకాంత్, గాదె వంశి తదితరులు పాల్గొన్నారు.

**సూర్యాపేట ః** భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అవార్డు గ్రహీత అటల్ బీహారి



వాజ్‌పాయి శత జయంతి వేడుకలను బుధవారం జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణలు వాజ్‌పాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దురాజుపల్లిలోని వివేకానంద వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి, పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం వాజ్‌పాయి పార్టీకి, దేశానికి చేసిన సేవులను గుర్తు చేసుకొని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సలిగంటి వీరేంద్ర, ఎండి ఆబిద్, చల్లమల్ల నరసింహ, సలిగంటి శ్రీనివాసు, సంద్యాల సైదులు, పలస మల్సూర్ గౌడ్, అయితగాని జానయ్య, రంగినేని లక్ష్మణ్‌రావు, షేక్ సలీంపాషా, ఎండి వాజీద్, బండ్లపల్లి శ్రీనివాస్, రాపోలు ఉపేందర్, వలపట్ల మహేష్, శివరాత్రి రవి, షేక్ రఫీ, పొదిల రాములు, సిరిపంగి ప్రసాద్, పుట్టూరి జనార్థన్ రెడ్డి, మల్యాల రామారావు, పుట్టూరి శ్రీనివాస్ రెడ్డి, యాసాని లింగస్వామి, లింగంపల్లి సైదులు, అలిశెట్టి వెంకన్న, రంగినేని రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** భారతరత్న భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజపేయి



100వ జయంతి వేడుకలు బుదవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించి నారు. ఈ సందర్బంగా బిజెపి నాయకులు వాజపేయి చిత్రపటానికి పూల మాలలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ గౌడ్, మాజీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎండి మాజీద్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కొత్త శంకర్, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, దళిత మోర్చా మండల ఉపాధ్యక్షుడు పెనుమండ్ల రాము, దళిత మోర్చా మండల ప్రధాన కార్యదర్శి పందుల నరేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

**తుర్కపల్లి :** మాజీ ప్రధాని, భారతరత్న గ్రహీత డాక్టర్ అటల్ బిహారీ వాజ్పేయి



ఆశయ సాధన కోసం నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని, మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ శత్రు నాయక్ బుధవారం అటల్ బిహారీ వాజపేయి100వ జయంతి సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంలో బీజేపీ మండల పార్టీ ఆధ్వ ర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి శత జయంతిని ఘనంగా నిర్వహిం చారు. అదేవిధంగా హాస్పిటల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రజలకు ఆయన ఎనలేని సేవలు చేశారని కొని ఆడారు. అనాగారిన వర్గాలకు మేలు కోసం సంక్షేమ పథకాలు ద్వారా ప్రజలకు అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారా యణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆకుల సైదులు, ఆకుల రమేష్, బీజేవైయం జిల్లా కార్యదర్శి మేకల పాండు యాదవ్,జిల్లా మైనార్టీ మోర్చ ఉపాధ్యక్షులు చాంద్ పాషా, కిసాన్ మోర్చ అధ్యక్షుడు ఆకుల భాస్కర్, మండల అధికార ప్రతినిధి కందుకూరి వేణు, బూత్ అధ్యక్షుడు ఆకుల భాస్కర్, యేషబోయిన నాగరాజు, భాను, లక్ష్మినర్సయ్య, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ :** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని వాజ్పేయి 100వ పుట్టినరోజు వేడుకలు 15వ వార్డులో రాష్ట్ర నాయకులు నూనె సులోచన గ ఇంటి నందు పెద్ద ఎత్తుననిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు వస్త్రములను పంచి, వారిచే కేక్ కట్ చేసి జయంతి వేడుకల ను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ నాయకులు సత్తుపల్లి నియోజక వర్గ ఇన్చార్జి కనగాల వెంకట రామయ్య హాజరై మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్ పాయ్ భారతదేశం గర్వించదగ్గ ప్రధానుల్లో ఒకరిని వారన్నారు. భారతీయ జనతా పార్టీ స్థాపించిన తరువాత అధికారంలోకి వచ్చి



ఐదేళ్లు పాలించిన కాంగ్రెస్సే తర ప్రధానిగా నిలిచారని అన్నారు. విలువలతో కూడిన రాజకీయాలుచేశారని అన్నారు. వాజ్‌పాయ్ మనందరికీ ఆదర్శప్రాయమని, ఆయన అడుగుజాడల్లో నాయకులు కార్యకర్తలు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కనగాల నారాయణ, పట్టణ అధ్యక్షులు సాతులూరి హనుమంతరావు, యాదా రమేష్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెలువల చిట్టిబాబు, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి శ్రీను, జిల్లా కార్యవర్గ సభ్యులు ఓరుగంటి పురుషోత్తం, కొడ్లే రవి, దేవరసెట్టి బ్రహ్మం,జిల్లా నాయకులు వెంకటేష్ బాబు,భోదిశి లక్ష్మణ్,మునగాల శ్రీనివాస్, అంబటి సుధాకర్ రెడ్డి,ఒంగోలు పిచ్చయ్య, షేక్ ఖాజాబీ, కృష్ణవేణి,ఎం దేవి,భాగ్యరాజా,నాగేంద్ర చారి రామకోటి, జిల్లా జనార్దన్, వెంకటకృష్ణబుస్సా స్వాతి, డి లక్ష్మీ, స్వామి నాగేశ్వర రావు, తదితరు కార్యకర్తలు పాల్గొన్నారు.

**చండూర్ :** భారత దేశ మాజీ ప్రధాని, భారత రత్న దివంగత నేత శ్రీ అటల్ బిహారీ



వాజ్ పేయి శత జయంతి సందర్భంగా చండూరు మండల, మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. తదనంతరం శత జయంతి వేడుకల్లో భాగంగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు స్థానిక మున్సిపల్ కేంద్రంలోని 206 బూత్ లో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా బుడిగ జంగాల కాలనీలో మిని వాటర్ ట్యాంక్ ను మరియు పరిసరాలను శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరిగింది. అలాగే వివిధ ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్లో పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల,మున్సిపల్ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, జిల్లా అధికార ప్రతినిధి నకిరేకంటి లింగస్వామి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ మాదగోని నాగార్జున, యువ మోర్చా రాష్ట్ర నాయకులు భూతరాజు శ్రీహరి, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ రావిరాల శ్రీను,జిల్లా నాయకులు ఇరిగి ఆంజనేయులు, కాసాల వెంకట్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు జెట్టి యాదయ్య, నలపరాజు యాదగిరి,యువ మోర్చా జిల్లా నాయకులు, సోమ శంకర్, శిరసవాడ నాగరాజు, పేర్ల గణేష్, యువ మోర్చా మండల అధ్యక్షులు ఇడికూడా మోహన్, బూత్ అధ్యక్షులు, సామ వెంకట్ రెడ్డి,చిట్టిప్రోలు వెంకటేశం, మల్లేకేడి రాజేష్ ఖన్నా, నాగరాజు, తోకల రవీందర్,పున్న అరుణోదయ్, బోయపల్లి కిరణ్, నాయకులు రావిరాల ఓంకారం, గండు శ్రీకాంత్, వీరమల్ల రాంశెట్టి, పులకరం నాగరాజు, తీరందాసు నర్సింహ, వేనేపల్లి కేశవరావు, మల్లికార్జున్, కడారి నర్సింహ, నలపరాజు లోకేష్, బొమ్మకంటి చంద్రశేఖర్, దోటి నవీన్, కళ్ళెట్ల నాగరాజు, పెండ్యాల సాయి తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి :** భువనగిరి జిల్లా కేంద్రంలోని వినాయక చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరామ్ ఆధ్వర్యంలో ఘనంగా సత జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ,. భారతీయ జనతా పార్టీలో క్రమశిక్షణకు మారు పేరు అయినటువంటి స్వర్గీయ భారతరత్న శ్రీ అటల్ బిహారి వాజ్పేయి మహనీయులు స్ఫూర్తి ప్రదాత అయినటువంటి వాజ్పేయి అగ్రదేశాలు ఎన్ని అంక్షలు విధించినప్పటికీ అను పరీక్షలను విజయవంతంగా నిర్వహించారు. గ్రామీణ సడక్ యోజన ద్వారా పట్టణాలు పల్లెలను కలుపుతూ వాణిజ్యపరంగా ఎన్నో గ్రామాలలో రోడ్లు లేని గ్రామాలకు గుర్తించి ముందుకు తీసుకెళ్లారని అన్నారు. గ్రామ సడక్ యోజన పథకం ద్వారా దేశంలో అనేక ప్రాంతాలను అనుసంధానం చేసిందని, వాజ్పేయి ప్రభుత్వం చేసిన కృషి ఎంతో గుర్తించదగిందని అదేవిధంగా సర్వ శిక్ష అభియాన్ వంటి కార్యక్రమం దేశవ్యాప్తంగా ప్రజలకు పేదలకు సమాజంలో ఆదరణకు నోచుకోకుండా పోయిన వర్గాలకు ఆధునిక విద్యను అందుబాటులోకి తీయగలిగిన భారతదేశ ఆవిష్కరించాలన్న, అనేక ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టినందుకు ఆయన ఆధ్వర్యంలో ప్రభుత్వం చర్వతీస్తుందని ఆ ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా,కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి,చందుపట్ల వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు జాయినపల్లి శ్యాంసుందర్, వై జయంతి, నీలం రమేష్, సుర్వి శ్రీనివాస్, జనగాం కవిత నరసింహ చారి,డిఎల్ఎన్ గౌడ్, బిక్షపతి, భాస్కర్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి, వల్లంశెట్టి నాగేష్, చీరిక సురేష్ రెడ్డి, ఎదగాని సంతోష్, తాడూరి బాల శంకర్, దాసరి స్వామి, మల్లికార్జున్, తంగళ్ళపల్లి గిరిధరాచారి, కుల్లోజు సతీష్, నాగరాజు, నవీన్, మాటూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



రాజాపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండలం కాల్వపల్లి గ్రామంలో క్రిస్మస్ పర్వదిన వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కల్వరి చర్చిలో జరిగిన వేడుకల్లో ప్రత్యేక ప్రార్ధన కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా మండలంలోని పలు చర్చిలను విద్యుత్ దీపాలతో అందంగాలంకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక మంది ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ జరుపుకునే క్రిస్మస్ పండుగను క్రైస్తవులంతా సంతోషంగా చేసుకోవాలని కోరారు. సాటి మనిషి పట్ల ప్రేమను, దయను కలిగి ఉండి నిస్వార్ధంగా సేవ చేయడం,ఆ ఏసుక్రీస్తు నుండి మనం నేర్చుకోవాల్సిన సుగుణాలు, మనకు కీడు తలపెట్టిన వారినైన సరే క్షమించగల గొప్పగుణం ఏసు నుండి నేర్చుకోవాలని యేసుక్రీసు బోధనలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఇంజ నరేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాలోత్ విట్టల్ నాయక్, బాలరాజు, కళ్లెం పాండు, రాంజీ నాయక్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాకల్లా శ్రీకాంత్, పాస్టర్లు ఇంజ స్వామి, శ్రీరాములు, వినోద్, కాకల్ల సుధాకర్,పెంట ఆంజనేయులు,ప్రవీణ్, ఇంజనరేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**చిలుకూరు :** క్రీస్తు శాంతి సందేశం సర్వమానవాళికి అనుసరణీయమని కోదాడ



డిఎస్పీ శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం క్రిస్మస్ పర్వదినం వేడుకలను పురస్కరించుకొని చిలుకూరు మండలం ఆచార్యులగూడెం గ్రామంలో ఆలోచన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ ప్రేమ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలుకూరు మండలంతో పాటు నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఇతరుల పట్ల ప్రేమ సహనం శాంతి సేవాభావం లాంటి గొప్ప గుణాలను ఆచరించాలని శాంతి దూత ఇచ్చిన సందేశం మనందరికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది క్రీస్తు జన్మదినాన్ని క్రిస్మస్ పర్వదినముగా జరుపుకొంటూ సంతోషంతో బంధువులకు స్నేహితులకు బహుమతులు ఇచ్చుకుంటూ ఆనందంగా క్రిస్మస్ పర్వదినాన్ని జరుపుకుంటారని తెలిపారు. ప్రతి పండుగలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. అన్ని మతాలవారు ఇతర మతాల యొక్క పండుగలను గౌరవించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఆలోచన ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనియమని భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరి ఓబయ్య, కొవ్వూరి వెంకటేశ్వర్లు, గంటా శ్రీనివాసరావు, సోమపంగు గణేష్,అంబటి సైదిరెడ్డి, గట్టు వీరయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి గుండప్పని రామారావు, సారెడ్డి బిక్షం రెడ్డి, నెమ్మాది కృషయ్య, పారెల్లి మహేష్, బొడ్డుపల్లి పుల్లయ్య, సాతులూరి గురవయ్య, అక్కినపల్లి జానకి రమాచారి, పాస్టర్స్ సేమ్ ఆనంద్, ముసి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** చింతపల్లి మండల వ్యాప్తంగా క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలు



ఘనంగా నిర్వహించారు. చింతపల్లి మండల కేంద్రంలో పాటు, కురుమేడు, గోడ కొండ్ల, మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో చర్చిలలో ప్రార్ధనలు చేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ జెడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి మాజీ ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, మాజీ సర్పంచ్, కొండూరు. శ్రీదేవి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అంగిరేకుల విజయ గోవర్ధన్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు ప్రార్ధనలో శేలం చర్చ్ పాస్టర అమ్మ మరిఎం.బెంజిమెన్, బల్లెం.శామ్యూల్, వంశి, రమేష్ కార్తీక్, సన్నీ, బి.ఇస్తర్ రాణి, లక్ష్మి, నైమి, మమత, మారియా తదితరులున్నారు. క్రైస్తవులకు తెలంగాణ ప్రభుత్వం పార్టీలో, ప్రభుత్వంలో స్థానం కల్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

**చింతపల్లి :** చింతపల్లి మండలం వ్యాప్తంగా వివిధ గ్రామాలలోని అన్ని పాఠశాలలో



క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పోలేపల్లి రామ్‌నగర్‌లోని బ్లూమ్స్ స్కూల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపల్ అండ్ కరస్పాండెంట్ మన్సూర్ ఖాన్ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, మండల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. రాములు, సుధాకర్, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

**కోదాడ :** కోదాడ పట్టణంలోని నయానగర్‌లో గల బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు



బుధవారం ఘనంగా నిర్వహించారు. పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో తెల్లవారు జామునే పెద్ద ఎత్తున తరలివచ్చిన దైవజనుల మధ్య ఏసుక్రీస్తు జననం పై నిర్వహించిన నాటికలు, నృత్యాలు, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. కాగా ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డిలు హాజరై కేక్ కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీస్తు చూపిన బోధనలు క్షమాగుణం, శాంతి, కరుణ, సహనం, ప్రేమ, సదా అనుసరణీయమని వారు చూపిన బాటలో ప్రతి ఒక్కరు జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్ లంకెల రమాదేవి, నిరంజన్ రెడ్డి, మున్సిపల్ క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యురాలు వంటేపాక జానకి ఏసయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు బొల్లి కొండ కోటయ్య, గిరిజన ఉపాధ్యాయ రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు జగ్గు నాయక్, హెడ్ కానిస్టేబుల్ జాన్,సోంపంగు నాగేశ్వరరావు, రామకృష్ణ,విజయానంద్, మోజెస్, రాంబాబు, ద్రాక్షావల్లి,సునీత పాల్గొన్నారు.

**భువనగిరి :** భువనగిరి పట్టణంలో టిపిసిసి డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి



రవికుమార్ ఆధ్వర్యంలో స్థానిక బెలివర్ చర్చ్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి చీరలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా తంగళ్ళపల్లి రవికుమార్ మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమని చెప్పిన యేసు క్రీస్తు బోధనలు విశ్వమానవాళికి మార్గదర్శకంగా నిలుస్తాయి. విశ్వ మానవులకు ప్రేమ సౌభాతత్వం పంచిన ఏసుక్రీస్తు మార్గం ప్రతి ఒక్కరికి అనుసరణీయం. అన్ని మతాల సారాంశం మానవత్వమేనని ఆయన ఎంచుకున్న మార్గం అందరికీ దిక్సూచిగా నిలుస్తోంది. శాంతి సహనం కరుణ ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని బోధించిన జీసస్ మాటలు సదా అనుసరించాల్సిన మార్గం. ఏసుక్రీస్తు నేర్పిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం సర్వమత హితంగా పరిపాలన చేస్తుంది. అన్ని మతాల ప్రజల అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం స్థిర సంకల్పంతో కట్టుబడి పని చేస్తుంది. క్రిస్టియన్ మైనారిటీల సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా భువనగిరి నియోజకవర్గ క్రైస్తవ సోదర సోదరీమణులు ఆనందంగా ఈ వేడుకల ఈ పండుగను జరుపుకోవాలని మనస్ఫూర్తిగా మరొక్కసారి కోరుకుంటూన్నా అని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్ పచ్చళ్ళ హేమలత జగన్,టీపీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి, మహమ్మద్ రఫీ ఉద్దీన్ గౌరీ (తాహెర్), మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ముల్తానిషా ముత్తు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శెట్టి బాలయ్య, నక్కల ఆదినారాయణ, హీరో కార్ శ్రీనివాస్, పల్లెర్ల యాదగిరి, అవిశెట్టి పాండు, ములుగు లక్ష్మయ్య, మైనార్టీ నాయకుడు జలీల్, కరీం తదితరులు పాల్గొన్నారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

**మోత్కూర్ :** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంతో పాటు, మండలంలోని వివిధ గ్రామా



లలో బుధవారం క్రిస్మస్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. పలు చర్చిల యందు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకు న్నారు. ఏసుప్రభును ఆరాధిస్తూ ఒకరినొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**భువనగిరి :** ఏసుక్రీస్తు, అందరి రక్షకుడు, అందరి ఆదర్శప్రాయుడని, భువనగిరి



ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి బుధవారం భువనగిరి పట్టణం లోని క్రిస్టియన్ గాస్పల్ చర్చలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ ఏసుక్రీస్తు యొక్క బుక్ ఆఫ్ మర్మన్ మనకు ఏం చెప్తుందంటే జీవితంలో అత్యంత కీలకమైన పాత్ర విశ్వాసం, నమ్మకం, భవద్వేగం, ద్వాతకం, అని సూత్రాలను చెబుతుందని అన్నారు. ఏసుక్రీస్తు ఈ లోకానికి అవతార మూర్తిగా మానవుల పాపము నిమిత్తము రాబోతున్నాడని అనేక ప్రవక్తలు బైబిల్ లో రాశారని గుర్తు చేశారు. సాటి మనిషి పట్ల ప్రేమను, దయను, కలిగి ఉండి నిస్వార్ధంగా సేవ చేయడం ఏసుక్రీస్తు నుండి మనం నేర్చుకోవాల్సిన సుగుణాలు అని మనకు కీడు తలపెట్టిన వారినైనా సరే క్షమించగల గొప్ప గుణం పేషనుండి నేర్చుకోవాలని, కరుణామయుడైన యేసు దీవెనలు మీ ఇంటిల్లపాదికి లభించాలని కోరుకుంటూ క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రేమా శాంతి ద్వారా ఏదైనా సాధించవని సాధించవచ్చని ఏసుప్రభు నిరూపించాడని ఏసుక్రీస్తు బోధనలు నేటి యువతర ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఏసు ప్రభువు గురించి సందేశం ఇచ్చారు.శాంతి మార్గంలో అందరు నడవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిషప్ భక్త వరుసలాం, విక్రమ్, వినోద్, బట్టు ప్రేమ కుమార్, రాబ్ సన్, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, గ్రంథాలయం చైర్మన్ మహమ్మద్ ఉర్ రెహమాన్ అవైస్ చిస్తీ, టౌన్ సీఐ సురేష్ కుమార్, బర్రె జహంగీర్, రాంచంద్రయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వెంకటేష్ పాల్గొన్నారు.

## వీరబోయిన నరసయ్య దశదినకర్మకు హాజరై

# నివాళులర్పించిన తీగల గిరిధర్ రెడ్డి

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అన్నారం గ్రామములో బుధవారం నిర్వహించిన ఇటీవల మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరబోయిన నర్సయ్య యొక్క దశదినకర్మ లో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి హాజరై నరసయ్య చిత్రపటానికి నివాళులర్పించి అతని కుటుంబీకులను పరామర్శించినారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఉప్పల యాదయ్య,గ్రామ వార్డు మెంబర్ వీరబోయిన రమేష్, వీరబోయిన చంద్రయ్య ,జటంగి సౌనయ్య, జిల్లా నాయకులు దరిపెల్లి వీరన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్, సేవాదళ్ మండలాధ్యక్షుడు నెల్లుట్ల మహేష్ ,సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొల్క సైదులు, మండల ప్రధాన కార్యదర్శి ఇరుగు కిరణ్, మండల యువజన కాంగ్రెస్ నాయకుడు కొరివి గంగయ్య, నాయకులు పాల్గొన్నారు.



# హాలియా పట్టణంలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

## – శాంతి కర్త ప్రార్ధన మందిరంలో దుస్తుల పంపిణీ, విందు కార్యక్రమాలు



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మున్సిపాలిటీ ఆరో వార్డు పరిధిలోని శాంతి కర్త ప్రార్ధన మందిరంలో ఘనంగా జరిగిన క్రిస్మస్ ఆరాధన వేడుకలో భాగంగా నిర్వహించిన దుస్తుల పంపిణీ మరియు విందు కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక కౌన్సిలర్ గౌని సుధారాణి రాజా రమేష్ యాదవ్. ఈ సందర్భంగా కౌన్సిలర్ సుధారాణి రాజా రమేష్ యాదవ్ మాట్లాడుతూ క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు. క్రిస్మస్ వేడుక సంతోషంతో జరుపుకునే సందర్భం ప్రభువైన యేసుక్రీస్తు పుట్టుకను ఆరాధించే శుభ సందర్భం. ఈ పండుగ ప్రజల జీవితాలను శాంతి, సద్భావన, కరుణతో నింపుతుంది. ఈ పండుగ సందర్భంగా ఇతరుల పట్ల ప్రేమ, దయతో మన హృదయాలను వెలిగిద్దాము. క్రిస్మస్ పండుగ ప్రపంచ వ్యాప్తంగా శాంతిని పెంపొందిస్తుంది. మన మానవజాతిలో సామరస్యాన్ని కొనసాగించడానికి సహాయ పడుతుందని ఆశిస్తున్నని అన్నారు. అంతేకాకుండా లిఎంపీ కుందూరు రఘువీర్, ఎమ్మెల్యే కుందూరు జైవీర్ సహకారంతో నిత్యం అందు బాటులో ఉండి ప్రతి సమస్యలను పరిష్కరిస్తూ అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘకాపరి పాస్టర్ ఫిలిప్ బాలునాయక్, ముని నాయక్ మల్లయ్య, పట్టణ ప్రజలు అనేకమంది చర్చి విశ్వాసులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి, ఐదుగురికి గాయాలు





భువనగిరి కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, ఐదుగురికి తీవ్ర గాయాలైన సంఘటన భువనగిరి పట్టణ శివారు సింగన్నగూడెం చౌరస్తా వద్ద చోటు చేసుకుంది. పట్టణ పోలీసులు తెలిపిన ప్రకారం హైదరాబాద్ రామంతపూర్ శాంతినగర్ కాలనీకి కు చెందిన తేరాల యశ్వంత్ (17), కారు డ్రైవర్ మొహమ్మద్ అబ్దుల్ సుఫియాన్ (20)లు మృతి చెందగా అర్జున్, నితిన్, శ్రీను, షాకిబ్, ముని, జయంత్‌లు స్నేహితులు అందరూ కలిసి జిల్లాలోని పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దైవదర్శనానికి వెళ్లి అక్కడ దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం చోటు చేసుకోగా ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా ఐదుగురుకి తీవ్ర గాయాలు అయినట్లు పోలీసులు వెల్లడించారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. బాధ్యత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు భువనగిరి టౌన్ ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు.

# శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహాలు, పడి, అభిషేక పాత్రల బహూకరణ



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధానానికి ముఖ్యమంత్రి చీఫ్ పిఆర్వో బోరెడ్డి అయోధ్య రెడ్డి, అతని సోదరుడు బోరెడ్డి ఉపేందర్ రెడ్డిలు అయ్యప్ప సన్నిధానానికి శ్రీ గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప స్వామి విగ్రహాలను, పడి, అభిషేక పాత్రలను వారి తండ్రి బోరెడ్డి సత్తిరెడ్డి జ్ఞాపకార్థం బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీర్వాదాలు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో, సిరి సంపదలతో ఉండాలని భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు పత్తిపాటి హనుమంతరావు, పత్తిపాటి రామారావు, పత్తిపాటి ఆనంద్, బోడ నవీన్ కుమార్, కట్కూరి రాజు, పుట్ట ఆంజనేయులు, మడిగే వెంకటస్వామి, పల్లె నరేష్, బండారి కనకరాజు, పాముల బాలకృష్ణ, కొడపాక నరసింహ, సాగర్ల పరమేష్, ఆదిమూలం రాజేష్, వేముల మల్లేష్, రాసాల ఐలేష్, బొల్లారం రవి, వంగాల ఉదయ్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి




మోత్కూర్, మేజర్‌న్యూస్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో పానుగుల రమేష్ అధ్యక్షతన పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏడాది ప్రజాపాలనలో సాధించిన విజయాలపై విజయోత్సవ సభలు నిర్వహిస్తున్నప్పటి నేటికీ అనేక సమస్యలు, ప్రజలకు ఇచ్చిన హామీలు పరిష్కారం కాకుండా ఉన్నాయని అన్నారు. రైతు భరోసా ఇంతవరకు అమలు కాలేదని, వ్యవసాయ కూలీలకు రూ, 12000 లు, వృద్దులు, వితంతువులకు రూ, 4000/లు, వికలాంగులకు రూ.6000/లు, పెన్షన్ చెల్లిస్తామని ఇచ్చిన హామీలపై ఇప్పటి వరకు ఊసే ఎత్తడం లేదని విమర్శించ్చారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వలేదని, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆశావర్కర్లు, పంచాయితీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ, ఆందోళనలు చేస్తున్నా వారి సమస్యలను పట్టించుకోక పోగా, అక్రమ అరెస్టులతో నిర్బంధిస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, రైతు సంఘం సీనియర్ నాయకులు పైళ్ల యాదిరెడ్డి, మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, మామిడి కృష్ణ, కందుకూరి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ శాఖలోకి ఆహ్వానం శుభ పరిణామం

మోత్కూర్, మేజర్‌న్యూస్ : వివిధ శాఖలలో సర్దుబాటు కాబడిన పూర్వ వీఆర్ఏ, వీఆర్వోలను తిరిగి రెవెన్యూ శాఖలోకి ఆహ్వానిస్తూ ఆప్షన్ ఇవ్వడం శుభ పరిణామం అని వీఆర్ఏల సంఘం రాష్ట్ర కో చైర్మన్ దాసరి వీరన్న అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రెవెన్యూ శాఖలోకి ఆహ్వానిస్తూ ఆప్షన్ ఇవ్వడం శుభ పరిణామం అన్నారు. అలాగే వీఆర్ఏలందరినీ తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని కోరారు. కొత్త రెవెన్యూ చట్టాన్ని స్వాగతిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి శ్రీనివాస రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీకాంత్ రాజ్ జన్మదిన వేడుకలు



మోత్కూర్, మేజర్‌న్యూస్ : ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీకాంత్ రాజ్ జన్మదిన వేడుకల ను బుధవారం ఆరాధ్య ఫౌండేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్ డే కేక్ ను ఆరాధ్య ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు గనగాని నర్సింహ, మాజీ సర్పంచ్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో గత కొన్నేళ్లుగా నిరుపేదలకు ఆపద, ప్రమాద సమయాల్లో వందలాది కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తు అండగా నిలుస్తున్న శ్రీకాంత్ రాజ్ ఇలాంటి పుట్టినరోజులు మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ కల్వల నరేష్, వెలిమినేటి జహంగీర్, దబ్బెటి సోంబాబు, బుంగపట్ల యాకయ్య, బుర్ర శ్రీనివాస్, జి వీరేందర్, సైదులు, బిక్షం, దేవస్వామి, గోవర్ధన్, సాయి, రంజిత్, రాము, ఎల్లేష్, రవి, ప్రభాకర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి పోలీస్ స్టేషన్‌లో

# బిగ్ టీవీ యాజమాన్యం పై ఫిర్యాదు

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పై తప్పుడు కథనాలు ప్రసారం చేసిన బిగ్ టీవీ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని భువనగిరి పట్టణ అధ్యక్షుడు ఏవీ కిరణ్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ లో బిఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసి, ఆయన మనస్తత్వాన్ని భంగం కలిగించే విధంగా విడ్డూరంగా ఉందని అన్నారు. భువనగిరి నియోజకవర్గం ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఎనలేని సేవలు అందించి అనేక అభివృద్ధి చేసిన అభివృద్ధి ప్రదాత కు మారుపేరు ఒక్క పైల శేఖర్ రెడ్డి అని అన్నారు. అటువంటి మచ్చలేని మనిషి పై వ్యాఖ్యలు చేయడం సరికాదని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో రైతు సమన్వయ జిల్లా కన్వీనర్ అధ్యక్షులు కొల్పుల అమర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయన ఆంజనేయులు, కౌన్సిలర్ లు జిల్లా బి ర్ ఎస్ నాయకులు, మైనార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధానమంత్రి

# అటల్ బిహారీ వాజిపేయి జయంతి వేడుకలు

వలిగొండ, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ మాజీ ప్రధానమంత్రి , భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతిని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో టేకుల సోమవారం గ్రామంలోని సాధన మానసిక వైకల్య కేంద్రంలో మధ్యాహ్న భోజన వితరణ కార్యక్రమం, పండ్ల పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా రథసారధి పాశం భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ అటల్జీ దేశానికి చేసినటువంటి సేవను వారు తీసుకొచ్చినటువంటి సంస్కరణలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, జిల్లా క్రియాశీలక సభ్యత్వ ప్రముకు మాజీ ఏసిపి బొట్టు కృష్ణ జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి జిల్లా సభ్యత్వ ప్రముకు రాచకొండ కృష్ణ పార్టీ సీనియర్ నాయకులు దంతూరి సత్తయ్య, సీలోజు శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాక పుల్లయ్య, బచ్చు శ్రీనివాసు, ఉడుత భాస్కర్, మంగు నరసింహారావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లోడె లింగస్వామి గౌడ్, మండల ఉపాధ్యక్షులు గంగాధరి దయాకర్ కార్యదర్శిలు ఎదురుగట్ల వెంకటేశం, మందుల నాగరాజు, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ బుంగమట్ల మహేష్ ,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కొత్త రామచంద్రం, యువ మోర్చా మండల అధ్యక్షుడు రంజిత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆమనగంటి శివ, కీర్తి వెంకటేశం, మండలోజు రాజేశ్వర చారి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

సూర్య



# గోడకొండ్ల గ్రామంలో భక్తి భావం పెరగాలి

## మాజీ సర్పంచ్ విజయ గోవర్ధన్

## ప్రతిరోజు ప్రతి ఇంట్లో అయ్యప్ప శరణు ఘోష



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రతిరోజు ప్రతి ఇంట్లో అయ్యప్ప శరణు ఘోష గత నెల రోజులుగా నిర్విఘ్నంగా కొనసాగుతుందని అయ్యప్ప గురు స్వామి ఇడుకుల్ల. భరత్ గురుస్వామి అన్నారు. బుధవారం అయ్యప్ప స్వామి శరణు ఘోష గోడకొండ్ల మాజీ సర్పంచ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు అంగిరేకుల విజయ గోవర్ధన్ ఇంట్లో అయ్యప్ప స్వాములు పూజలు నిర్వహించారు. సుమారు 50 మంది స్వాములు పాల్గొని అయ్యప్ప శరణు ఘోష చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు గోవర్ధన్ మాట్లాడుతూ అయ్యప్ప స్వాములు గ్రామంలో శరణు ఘోష ప్రతిరోజు, ప్రతి ఇంట్లో చెప్పడం వల్ల అయ్యప్ప దయవల్ల గ్రామము బాగుపడుతుందని, అభివృద్ధి చెందుతుందని, గ్రామంలో ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని, అయ్యప్ప దీవెనలు గ్రామం పై ఉండాలని ఆయన కోరారు. విజయ గోవర్ధన్ దంపతులను అయ్యప్ప స్వాములు దీవించారు. ఈ పూజా కార్యక్రమంలో పడకంటి శివ, బాజపల్లి. వెంకటయ్య (కోటి), తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ధోతి సంతోష్, సురిగి శేఖర్, చింటూ, బి.శ్రీకాంత్, మౌనిక వస్త్రాలయం నరేష్, కిరణ్, పాలకుర్ల కృష్ణ, దయాకర్ ,వినీత్, వెంకటేష్, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కార్యకర్తలు సస్పెండ్



భువనగిరి కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : భువనగిరి జిల్లాలో తేధి 10.12.2024న భువనగిరి పట్టణంలో పశువుల పాకలో బాలామృతం ఉన్నట్లు సమాచారం రాగా భువనగిరి యెస్.ఓ.టి పోలీసులు చీమల నరేశ్ యొక్క పశువుల పాక నుండి (9 ) బస్తాల బాలామృతం( 180 కేజీలు) స్వాదిన పరుచు కోవడం జరిగింది.తదుపరి చీమల నరేశ్ ని విచారించగా అట్టి బలామృతము మోత్కూర్ కు చెందిన బీసు ప్రశాంత్ (బాలామృతం పంపిణీ దారుడు ) దగ్గర తీసుకున్నట్లుగా పోలీసులకు తెలిపాడు. అనంతరము మోత్కూర్ పోలీసులు ప్రశాంత్ ఇంటి దగ్గరికి వెళ్ళి చూడగా ఇంటిలో 100 కేజీలు బలామృతము,48 లీటర్ల పాలు దొరికినవి.ఇట్టి విషయాన్ని ఏస్.ఓ.టి పోలీసులు జిల్లా సంక్షేమ అధికారి సమాచారం ఇవ్వగా. వెంటనే స్పంధించి ఈ సమాచారంను జిల్లాకలెక్టర్ తెలియ పర్చనైనది .తదుపరి భువనగిరి ప్రాజెక్టు సీడీపీవో అట్టి వ్యక్తులపై కేసు నమోదు చేయగా కేసు నమోదయిన ఇద్దరు వ్యక్తులను విచారించగా పట్టుబడిన బాలామృతం 4 అంగన్వాడీ కేంద్రాలయిన ఆలేర్ ప్రాజెక్టుకు చెందిన 1)మంతపురి, 2) పుట్టగూడెం 3) యాదగిరిగుట్ట-III, 4) మోత్కూర్ ప్రాజెక్ట్‌కు చెందిన మోత్కూర్-VIIవ అంగన్వాడీ కేంద్రాల సంబదించినదిగా విచారణలో తెలిపినారు.తదుపరి జిల్లా కలెక్టర్ ఆధేశాల మేరకు.అధనపు కలెక్టర్ (ఏల్‌బి)ఆద్వర్యములో ఎంక్వయిరీ నిర్వహించమని ఆదేశించగా సీడీపీవో మోత్కూర్, ఆలేర్ అట్టి (4) అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి రికార్డులను పరిశీలించగా పోషకాహార పంపిణీలో విషయములో లబ్దిదారులకు పోషకాహార పంపిణీ జరకగకుండానే ఆన్లైన్ లో మాత్రము ఖర్చు చేసినట్లుగా చూపించడం జరిగిందని, పోషకాహార పంపిణీలో అవకతవకలు జరిగినట్లుగా గుర్తొచ్చినట్లు తెలిపారు. పై విచారణ నివేదికల ఆధారముగా, సంభందిత అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలను తాత్కాలికముగా విధుల నుండి సస్పెండ్ చేస్తూ తదుపరి విచారణకు ఆదేశించనైనదని సంబంధిత అధికారులు తెలిపారు.

# ఘనంగా తాడోజువాణి శ్రీకాంత్ రాజు జన్మదిన వేడుక



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ జన్మదిన వేడుకను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు జయపాల్ నాయక్,ఆరాధ్య ఫౌండేషన్ తుంగతుర్తి మండల అధ్యక్షులు అంబటి రాములు, సూర్యాపేట జిల్లా నాయకులు అభిలాష్, ఆరాధ్య ఫౌండేషన్ సూర్యాపేట జిల్లా ఎస్టీ సెల్అధ్యక్షులు బానోతు వెంకన్న నాయక్, ఆరాధ్య ఫౌండేషన్ తుంగతుర్తి మండల ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు వీరా నాయక్,ధారాసింగ్,సూర్యాపేట జిల్లా నాయకులు బద్రి, మధు, ఆరాధ్య ఫౌండేషన్ మద్దిరాల మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు సుమన్ నాయక్, ఉల్లెందుల వెంకన్న,జయరాం నాయక్,రమేష్ నాయక్ పాల్గొన్నారు.

# హోమియోపతి డాక్టర్‌ను నియమించి ఇబ్బందులను తొలగించాలి

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః పట్టణంలో హోమియోపతి డాక్టర్ లేకపోవడంతో పట్టణ ప్రజలతో పాటు వృద్ధులు ఇబ్బందులకు గురవుతున్నారు. హోమియోపతి డాక్టర్ లేకపోవడంతో ప్రజలు,వృద్ధులు కోదాడ, మఠంపల్లి వంటి ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో వారు ఇబ్బందులకు ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుంది.పట్టణంలో హోమియోపతి డాక్టర్‌ను నియమించి తమ ఇబ్బందులను తొలగించాలని కోరుతూ బుధవారం వారు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకవెళ్లారు.

# అంతరాలు లేని విద్య అందరికి సమాన న్యాయం : ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : టిఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా కార్యాలయంలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో గౌరవ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ డిసెంబర్ 28 29 30 తేదీలలో నల్గొండ జిల్లా కేంద్రంలో గల లక్ష్మీ గార్డెన్ నందు టీఎస్ యుటిఎఫ్ ఆరవ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలు జరుగుతాయని మొదటి రోజు ప్రారంభంగా బహిరంగ సభ జరుగుతుందని ఈ సభకు రాష్ట్ర నలుమూలల నుండి 6 నుండి 7 వేల మంది హాజరవుతారని అన్నారు. 29 30 తేదీలలో సంఘ ప్రతినిధుల సభ జరుగుతుంది. ఈ రాష్ట్ర విద్యా హ, వైజ్ఞానిక మహాసభలలో ప్రభుత్వ విద్యా రంగం ఏ విధంగా ఉంది ఎలా అభివృద్ధి చెందాలి ప్రజలు ఏమి కోరుకుంటున్నారు ఇలాంటి విద్యా విషయ అంశాలపై చర్చలు ఉంటాయని తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో విద్యారంగమును అభివృద్ధి చేయకుండా ఉందని కనీస మౌలిక వసతులు కల్పించకుండా ఉపాధ్యాయుల ఖాళీలు నింపకుండా అలసత్వం చేసిందని కేవలం 5 నుండి 6 వందల గురుకులాలు అరకురా వసతులతో ప్రారంభించి గురుకుల లోనే మొత్తం విద్య అందుతుందని ప్రజలకు భ్రమలు కల్పించారు. దీంతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ రంగంలో విద్యార్థుల సంఖ్య తగ్గింది. ఈ ప్రభుత్వం విద్యారంగంపై శ్రద్ధ పెడుతున్నట్టుగా కనబడుతుంది అన్ని మేనేజ్మెంట్లలో సుమారు 22,000 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు దాదాపు 35,000 మంది ఉపాధ్యాయుల స్థానచలం కల్పించారు. గత ప్రభుత్వం ప్రభుత్వ బడులలో ఉన్న స్కావెంజలు తొలగించి గ్రామపంచాయతీ మున్సిపాలిటీ సిబ్బందితో పాఠశాలల్లో పారిశుధ్య పనులు చేయించాలని ఉత్తర్వులు జారీ చేయగా ఎమ్మెల్సీగా శాసన మండలిలో నేను సంఘంగా టీఎస్ యుటిఎఫ్ ఇది సాధ్యం కాదని వ్యతిరేకించడం జరిగింది, అయినా గత ప్రభుత్వం పెడచెవిని పెట్టింది పాఠశాల పారిశుధ్యం నిర్వహణ ఉపాధ్యాయులకు కష్టంగా మారింది. ఈ ప్రభుత్వం సంఖ్య ఆధారంగా పాఠశాలలో స్కావెంజర్ల నియామకానికి నిధులు విడుదల చేసి, బడులలో ఉచిత విద్యుత్ కల్పించడం జరిగింది. పాఠశాల విద్యా అనగా ప్రభుత్వ, మండల పరిషత్, జిల్లా పరిషత్, గిరిజన సంక్షేమ శాఖ, ఆశ్రమ పాఠశాలలో ఉంటాయి ఈ బడులలో సుమారు 28 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. వీటిల్లో కాస్త మెరుగుదల వస్తే 25 లక్షల మంది విద్యార్థులు చదువుకునేందుకు వసతులు ఉన్నాయి సరైన చర్యలు తీసుకుంటే ప్రభుత్వ బడలలో విద్యార్థుల సంఖ్య పెంచొచ్చు ఇలాంటి అంశాలపై రాష్ట్ర మహాసభలలో చర్చించడం జరుగుతుంది. విద్య వైద్యం ప్రభుత్వ ముఖ్య విధి విద్యపై శ్రద్ధ పెట్టడం ద్వారా ప్రభుత్వ బడులను బలోపేతం చేయడం కోసం మహాసభలు ఉపయోగపడతాయి అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు మరియు సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా ఈ మహాసభలలో చర్చ జరుగుతుంది. ప్రభుత్వ రంగం అంటేనే అసమానతలు సృష్టించే కర్మాగారం మరియు వ్యవస్థగా మారాయి ప్రైవేట్ బడులను ఒకే రకమైన ఫీజులు లేవు అంతేకాకుండా విద్య కూడా వివిధ రకాలుగా ఉంటుంది సిలబస్ రాష్ట్రమంతా ఒకే రకంగా ఉన్న ప్రభుత్వ రంగంలో విద్యను ఫీజులను బట్టి మార్చుతున్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశంలో సామాజిక, ఆర్థిక అంతరాలు తగ్గించు తగ్గించుటకు కోసమే ఈ రాజ్యాంగం అన్నారు. విద్య ద్వారా ఈ అంతరాలు పోవాలంటే ఒకే రకమైన బడులలో అందరూ చదవాలి అసమానమైన విద్య అసమానతులను పెంచుతుంది అందుకే ప్రభుత్వం విద్యలో సమానత్వం కోసం కృషి చేయాలని అన్నారు. భారతదేశంలో ఢిల్లీ కేరళ లాంటి రాష్ట్రాలు మాత్రమే విద్యలో ఉన్నత స్థితిలో ఉన్నాయని తెలిపారు పాలకుల కుట్రల వల్లనే విద్యలో అంతరాలు ఏర్పడ్డాయని అంతరాలు లేని విద్య నాణ్యమైన విద్య అందరికీ అందాలని ఏకత్వంలో భిన్నత్వను అర్థం చేసుకునే విద్య విద్యార్థులకు ప్రభుత్వం అందించాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2009 ఫిబ్రవరి 20, 21, 22 తేదీలలో యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలు జరిగాయి




తెలంగాణ రాష్ట్రంలో టీఎస్ యుటిఎఫ్ ఏర్పడి 10 సంవత్సరాలు, యుటిఎఫ్ ఏర్పడి 50 సంవత్సరాలు అవుతున్నందున విద్య వైద్యానికి సభలను వైభవంగా జరపడం జరుగుతుంది అన్నారు. రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి గారి మాట్లాడుతూ ఈ విద్యా, వైజ్ఞానిక సభలకు ప్రభుత్వం ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించిందని ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.నాగమణి టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, ఉపాధ్యక్షులు బి.అరుణ, నర్రా శేఖర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు జి.అరుణ, జిల్లా కార్యదర్శులు రమాదేవి, నలపరాజు వెంకన్న, పగిళ్ళ సైదులు, కొమర్రాజు సైదులు, వేదశ్రీ, ఆడిట్ కమిటీ కన్వీనర్ మురళయ్య, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శశిధర్, మైనార్టీ రెసిడెన్షియల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పయ్యావుల భరత్, సైదులు, జ్యోతి బాబు, సురేందర్ రెడ్డి, పగిడిపాటి నరసింహ, రమణ, రాజేష్, సంతోష, వివిధ మండలాల బాధ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.